# నైలెక్సు చీర



* రచన: శ్రీ నందివాడ వెంకటరమణ *

ఈ నెల అయినా శారదకి నైలెక్సు చీర కొనాలని అనుకొన్నాడు చలపతి. గత ఐదు సంవత్సరాలనుండి అనుకుంటూనే యున్నాడు. కాని అతని కోరిక తీరని కోరికే అయినది.

శ్రీ వెంకట రమణ క్లాత్ ఎంపోరియమ్ 'షోకేసు'లో ఉన్న, అందమైన ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌లో తయారు చేసిన బొమ్మకు కట్టిన అందమైన బ్లూ నైలెక్సు చీర చూడగానే తన భార్యకుకూడ ఒకటి కొంటె ఎంత బాగుండును అనుకొంటాడు చలపతి.

చలపతి ఎల్. డి. సి గా ఆఫీసులో పనిచేస్తున్నాడు ఎదుగు బొదుగు లేని జీతం. భార్య, ఇద్దరు సంతానముతో కష్టముమీద కాలం వెళ్ళబుచ్చుతున్నాడు.

తన 'కోక్లర్కు' గురున్నాథం ఆఫీసులో ఎల్లప్పుడు సరదగా నవ్వుతూ ఉంటాడు. తనవద్దకు వచ్చే పార్టీలను తగిన బరువుపెట్టందే వదలడు. సాధ్యమైనంతవరకు తన అవసరాలువారి ద్వారా తీర్చుకొంటాడు. కానీ అదే పని తాను చేయలేడు. నిజాయితీగా తన జీతంపై ఆధారపడతాడు.

ఏమోయ్! చలపతీ! ఎన్నాళ్ళు ఇలా ముడిగట్టుకొని కూర్చుంటావు. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి. నీ వొక్కడవే ముక్కుమూసు కూర్చుంటే సరిపోతుందా? నీ ఒక్కడవే నేమిటి దేశోద్ధారకుడు ఉపదేశం చేసేడు గురున్నాథం చలపతికి.

కానీ చలపతి, అంతరాత్మ అందుకు సుతరాం అంగీకరించలేదు. లంచం తీసుకోవడం ప్రభుత్వానికి. ప్రభుత్వానికి కన్ను కప్పి దేశానికి ద్రోహం చేయడమే అని అంటాడు. చలపతి.

ఆ రోజు ఉదయం ఆఫీసుకు బయలుదేరి వస్తున్నపుడు భార్య ఎదురుగుండా వచ్చి ఏమండి! చంటాడికి పాల డబ్బా అయిపోయిందండీ! పెద్ద వాడికి చొక్కాలు చినిగిపోయిందండి! ఇంట్లో సరకులు నిండుకున్నాయండీ అంటూ ఏకరవు పెట్టింది. ఏమిచేయడమా ! నెలాఖరున డబ్బులేదు అనుకుంటూ ఆఫీసువైపు బయలు దేరేడు చలపతి.

సాయంత్రం ఆఫీసునుంచి వచ్చేటప్పుడు తీసుకొనిరండి అంటూ శ్రీమతి చెప్పినమాటలు జ్ఞాపకం వస్తున్నాయి.

చేతిలో డబ్బులేకపోతే ఏ వస్తు అయినా మరచేననడం అలవాటు చేసుకొన్నాడు. పాపం భార్యకేమి తెలుసు తన దగ్గర డబ్బులేదని.

ఆ దినం ఆఫీసుకు వచ్చేడే కానీ మనస్సంతా అదోలా అయిపోయింది. ఏపని మనస్సుపెట్టి సరిగా చేయలేకపోయేడు, ఒక్కసారి గతం అంతా కళ్ళకు కట్టినట్లయింది.

తన పెళ్ళయిన క్రొత్తలో శారద సన్నగ తెల్లగా నాజూకుగా ఉండేది. ఇద్దరు పిల్లలతల్లి అనగానే నాజూకు అంతా పోయి, [illegible]ళ్ళ సంరక్షణతో, ఇంటి పనులతో సతమతమవుతూ అ[illegible] ఇబ్బందులతో చిక్కి సగమయింది.

పిల్లల పాలడబ్బాలకే లేని తను, భార్యకు ఖరీదైన నైలెక్సు చీర ఎలా కొనగలడు తన పిచ్చిగాని.

ఆఫీసులో గోడగడియారం టంగ్, టంగ్ మని ఐదు కొట్టింది. గుమస్తాలంతా ఫైల్సు మూసేసి యళ్ళకు బయలు దేరుతున్నారు చలపతికూడ బైటపడ్డాడు.

లంచ్ అవర్‌లో గురున్నాథంవద్ద తీసుకొన్న పదిరూపాయిలు పెట్టి చంటాడి పాలడబ్బాకొని, పరధ్యాన్నంగా ఆలోచిస్తూ నడుస్తున్నాడు.

ఈ ఘనమైన శారదకు నైలెక్స్ చీరకొనాలి. మరీ అడే ఆలోచన ఎలాగ, ఎలాగ, అదే తనకు అసాధ్యం?.

పోలడబ్బా భార్య చేతి కందించి, నీరసంగా వాలు కుర్చీలో చూరబడ్డాడు చలపతి. భార్య అందించిన వేడి వేడి కాఫీ త్రాగిన తరువాత కొంత తేలిక పడ్డది మనస్సు.

పిల్లలను నిద్రపుచ్చి తనవద్దకు వచ్చిన భార్యను చేర తీసి ఎప్పటికైన మన పరిస్థితి మారుతుందా? నీవు ఎప్పటికైన నైలెక్స్ చీర కట్టుకొంటె నేను కనులారా చూడ గలుగుతానా? అంటూ వాపోయేడు.

ఎందుకండి, అంత బాధ పడతారు. మనకు కూడ మంచిరోజులు రాకపోతాయా! అయినా, మీ పిచ్చిగాని ఇంట్లో గడబడమే కష్టముగా ఉంటే, నాకు అంత ఖరీదైన నైలెక్స్ చీర ఎందుకండీ? మీ నీతి నిజాయితీ ఎప్పటికైన మనకు మేలు చేస్తుంది, అంటూ భర్తను ఉరడించింది శారద.

ఆ! నీతి నిజాయితీ ఎక్కడ ఉన్నాయి? ఈ రోజు లలో వచ్చిన ప్రతీ పార్టీ వాడివద్ద లంచాలు గుంజుతారు. అటువంటి వారిని ఎవరు ఏమి చేయలేరు. నావంటివాళ్ళు ఏ నూటికి ఒక్కరు ఉంటే చివరకు మిగిలేది చీవాట్లే.


పోనీయండి! ఎవరినీతి, ఎవరి నిజాయితీవారి వద్దే ఉంటుంది. ఎప్పటికైన అదే జయిస్తుంది.

కాలం ఏప్పటికైన మనిషిలో మార్పు తెస్తుంది. ప్రపంచములో ఇంతమంది అప్పుడాళ్లు త్రొక్కుతూ ఉంటే, తాను ఒక్కడే మడికట్టుకు కూర్చుంటేలాభం ఏమిటి? తాను ఆ త్రోవలోనే నడవాలని నిశ్చయించుకున్నాడు చలపతి.

ఆ రోజు మేజర్ బ్రిడ్జి బిల్లోటి పాసు చేయాలి. వర్కు ఆర్డరు ప్రకారం బిల్లు సరిగా చేయలేదు కంట్రాక్టరు. బిల్లులో చాల కరెక్టు చేయవలసినవి ఉన్నవి.

తను అనుకొన్నట్లుగా 12-30 గంటలకు కంట్రాక్టరు


మా హృదయ పూర్వకమైన దీపావళి అభినందనలు!!




- ఎలెక్ట్రిక్ మోటార్లు.
- కాఫి గింజలను రోస్టు చేసే యంత్రములు.
- కాఫి గింజలను రుబ్బే యంత్రములు.
- నానపెట్టబడ్డ ఆహార ధాన్యాలను రుబ్బే యంత్రములు,

ఈ యంత్రములన్నీ తయారిస్తున్నాము. మీకు కావలసిన వాటికి ఆర్డరు ఇస్తే వెంటనే పంపగలము.

ఆంధ్రప్రదేశంలోని ఏజన్సీ షరతులకు ధరఖాస్తులు కోరబడుచున్నాము.

: వివరములకు :

Phone : 22430

JOTHI ENGINEERING WORKS

165, PATEL ROAD : : COIMBATORE-9

కనకయ్య చౌదరిగారు తన గోల్డు ఫ్రేము కళ్ళద్దాలు సరిచేసుకొంటూ ఆఫీసులో అడుగుపెట్టేడు.

చూడండి! మిస్టర్ చలపతిగారు ఆ బిల్లు, అదే! మేజర్ బ్రిడ్జి బిల్లు అండీ; ఈ రోజు పాసు అయేటట్లు చూడాలి అంటూ చేతులు చలపతి కుర్చీపై వేస్తు అతి వినయంగా చలపతితో చెప్పేడు. చలపతి కంట్రాక్టరు వంక ఒకసారి చూసి 'సారీ!' చౌదరిగారు మీ బిల్లులో కరెక్షన్స్ చాల ఉన్నాయి. ఇరెగ్యులారిటీస్ చాల ఉన్నాయి. ఈ రోజు అవదు ఈ రోజు మీరు ఆగాలి. బిల్లును. ఎ. ఇ. దొరగారికి తిప్పి పంపుదామని అనుకుంటున్నాను.

మీరే అలాగంటే ఎలాగండీ! మీరు ఆ బిల్లు ఇపుడు సరిచేయకపోతే నాకు చాల నష్టము వస్తుంది. అందుకే స్వయంగా వచ్చేను. ఎలాగో ఒక లాగ మేజర్ మెంట్సు దిద్ది ఆ బిల్లును పాసుచేయించండి. మీకు నేను చెప్పాల్సింది ఏముంది? అంటూ టేబిల్ మీద రెండు పచ్చకాగితాలున్న కవరు పెట్టేడు చౌదరి. సరే లెండి మీరంతగా చెప్పాలా! అంటూ చలపతి ఆ కాగితాల పైకి తీసేడు. అంతా తమదయ అంటూ వెళ్ళిపోయేడు కంట్రాక్టరు. అయిపోయింది, తను ఇంతకాలం కాపాడుకొస్తున్న నీతి నిజాయితి యొక్క గొప్పతనం అనుకొన్నాడు చలపతి. తనయొక్క ప్రత్యేకత ఏమీ మిగలలేదు.

ఒకసారి కంట్రాక్టరు యిచ్చి వెళ్ళిన కవరును డ్రాయర్ సొరుగులో నుండి తీసి చూసేడు. కవరులోంచి రెండు పచ్చకాగితాలు మేమే గెలిచేము అన్నట్లు చూచి నవ్వినట్లయింది చలపతికి.

కాని! ఆ పచ్చ నోట్లు రెండింటితో ఎప్పటినుంచో అనుకొంటున్న తన కోరిక హాయిగా తీర్చుకోవచ్చును. చక్కగా భార్యకు నైలెక్సు చీర కొని వెళ్ళవచ్చునని అనుకొన్నాడు చలపతి. తనయింటి యజమానురాలు సూర్యకాంతమ్మకి, పాలవాడికి, కిరాయి కొట్టువాడికి ప్రక్కనుంచి తప్పుకొని తిరగక్కరలేదు. వాళ్ళందరి ఎదురుగా రొమ్ము విరుచుకు తిరగవచ్చుననుకొన్నాడు.

ఆఫీసు వదలగానే తిన్నగా డ్రాయిర్ సొరుగును కవరు నెమ్మదిగా జేబులో పెట్టుకొని బైటపడ్డాడు చలపతి బజారు వైపు. బయలుదేరి వెళ్ళి బట్టలషాపులో అడుగుపెట్టేడు. భార్యకు ఇష్టమైన బ్లూ నైలెక్సు చీర దానిపై మేచ్ అయిన జాకెట్టు తీసుకొని షేక్ చేయించి పొట్లాం పట్టుకొని యిల్లుచేరుకొన్నాడు చలపతి.

శారదా! నీకు ఇష్టమైన వస్తువు తెచ్చేను 'ఏమిటో కనుక్కో చూద్దాము!' అంటూ భార్యను కేక వేసేడు.

వంటింట్లోంచి చేతులు తుడుచుకుంటూ వస్తూన్న శారద ఏమిటండీ! ఆ హడావిడీ! ఈరోజు యింత హుషారుగా ఉన్నారే, ఆఫీసులో ప్రమోషను అర్డర్సుగాని, ఏమైనా వచ్చేయా! ఏమిటి? అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది.


ప్యాకెట్టులోంచి తను తెచ్చిన బ్లూ నైలెక్సు చీరతీసి భార్య భుజాలనిండుగా కప్పి దగ్గిరగా తీసుకొన్నాడు చలపతి.

ఎక్కడిదం[illegible] ఇంత డబ్బు అంటూ చీర చూస్తు మురిసిపోయిం[illegible]రద.

వేగరము తయారవు, సినిమాకి వెళదాం అంటూ భార్యను తొందర చేసేడు చలపతి.

బ్లూ నైలెక్సు చీర, ఆదే రంగు జాకెట్టు, వేసుకొని, తలలో మల్లెలు తురుముకొని, నిండుగా ముస్తాబై తన వెంట వస్తూయున్న భార్యను చూసి మురిసిపోయేడు చలపతి.

వీధి గుమ్మం దిగేసరికి ఎదురుగా పోలీసు వ్యాన్ ఆగడం చూసి బిత్తర పోయేరు ఇద్దరు.



మీరేనా! చలపతిగారు అంటూ వ్యాన్‌లోంచి దిగేడు సబ్ ఇన్‌స్పెక్టర్. చలపతి దగ్గరగావస్తూ అవును నేనే నండి చలపతిని? మీకేం కావాలి అంటూ కంగారు పడ్డాడు చలపతి.

మిమ్ములను అరెస్టుచేస్తున్నాము. తప్పుడు లెక్కలతో సరిగాలేని బిల్లును పాసుచేసి కంట్రాక్టరు చౌదరిగారి దగ్గర లంచం తీసుకొన్నందుకు, అని చెపుతూ చలపతి చేతికి సంకెళ్ళు వేసేడు ఇన్‌స్పెక్టర్.

అమిదేటండీ! అంత పనిచేసేరు, ఎప్పుడైనా అలా తప్పుడు పనిచేసేరా! నే నెప్పుడైనా ఎదైనా కావాలని అడిగేనా? ఎంత పనిచేసేరండీ! అంటూ బావురు మంది శారద.

పదండి అంటూన్న ఎస్. ఐ. మాటలకి ఈ లోకం లోకి ఆలోచనలనుంచి తేరుకొన్న చలపతి శారద వంక చూచి, శారదా! ఇన్నాళ్ళు నా తీరని కోరిక ఈ విధంగా తేరింది. అంటూ విలపించేడు చలపతి.

ఏమండీ! నిద్రలో శారదా, శారదా అంటూ కలవరి స్తూన్నారు. పోలీసు లేమిటండీ అంటూ కుదుపుతూ లేపు తున్న భార్య వంక చూస్తు లేచేడు చలపతి.

ఆ! ఇదంతా కలయేనా? నిజంగా జరుగుతున్నాదను కొన్నాను అన్నాడు భార్యతో చలపతి.

కల ఏమిటండీ! అసలేమి జరిగింది అంటూ ప్రశ్నించింది శారద. కలలో తను కన్నదంతా భార్యతో చెప్పేడు చలపతి. పాడుకల అన్యాయం సొమ్ము ఎప్పుడు నిల్వ దండీ! మనకెప్పుడు అటువంటి డబ్బువద్దండీ! అంటూ శారద భర్తకు బోధించింది. ఇద్దరు మరల నిద్ర కుప క్రమించేరు.

తెల్లవారింది. లేచేసరికి తన కళ్లకి ఎదురుగా బ్లూ నైలెక్సుచీర, అదే రంగు జాకెట్టు వేసుకొని కాఫీ కప్పుతో నిలబడ్డ భార్యను చూసి ఆశ్చర్య చెకితుడయ్యేడు చలపతి.

ఒకసారి కళ్ళు నులుపుకున్నాడు, గిల్లుకున్నాడు. ఇది కలా! నిజమా! అని. అదేమిటండి! అలా చూస్తారు. అంటూ టేబిల్‌పై కాఫీకప్పు పెట్టి భర్తకు దగ్గరగా వెళ్ళి భుజంపై చేయి వేసింది.

మొన్న పదిరూపాయిల స్కీములో వచ్చిందండీ! మీకు తెలియకుండ కొన్నందుకు క్షమించండి. నెలకి 10 రూ. కట్టాలటండి. అల్లా 9 నెలలు కట్టాలి స్కీము వాయిదా ప్రకారం. మన అదృష్టము కొద్దీ మొదటి నెల లోనే మన నెంబరు వచ్చింది. అందువలన మనకి మనము కోరుకున్న వస్తువు యిచ్చేరు. మన నెంబరువచ్చింది గనుక మనం డబ్బు వాయిదాల ప్రకారం కట్టవలసిన అవసరం లేదు, నెంబరు రానట్లయిన 9 వాయిదాలు కట్టాలి. చివ రికి యిస్తారు. అని వివరంగా భార్య చెప్పిన మాటలు విని తెల్లబోయేడు చలపతి.

భార్య తెలివికి మెచ్చుకొంటూ తన దగ్గరగ తీసు కొన్నాడు. చలపతి. శారద అతని కౌగిలిలో ఇమిడి పోయింది.



కథాంజలి
[చక్కని కథల మాస పత్రిక]
[స్థాపితము 1938]

విడి ప్రతి ... 25 పై,
సంవత్సర చందా ... రూ. 5-00
(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాథమ్స్, స్వదేశమిత్రన్ బుక్ స్టాల్సులోనూ దొరకును.



జి.ఐ. ఎలెక్ట్రిక్
మోటారులు



మేము స్క్రీన్ ప్రొటెక్టెడ్ డ్రిప్ స్క్విరల్ కేజ్ ఇండక్షన్ మోటారులను 2,3,5, 7.5 & 10 H.P. లలో 400/440 వోల్టులలో 50 సైకిల్స్ ఎ, సి. సప్లైకు తగినట్టుగా తయారుచేయుచున్నాము.

: వివరములకు :

GOPALAKRISHNA INDUSTRIES
163, PATEL ROAD, : : COIMBATORE-9.